ప్రజాశక్తి

శనివారం 22 మార్చి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పైర్లకు నీటి ఎద్దడి

- వారాబందీతో అందని నీరు
- పల్నాడు జిల్లాలో ఇబ్బందులు పడుతున్న రైతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలో పంటలకు నీటి ఎద్దడి మరింత పెరిగింది. 90 రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల నీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. నాగార్జున సాగర్ కాల్వలకు అరకొరగానే నీటి విడుదల కొనసాగుతోంది. అంతేగాక వారాబందీ వల్ల నీటి విడుదల వల్ల చేతికి అందివచ్చే దశలో ఉన్న పంటలకు నీరు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జున సాగర్‌లో గరిష్టనీటి నిల్వ 312 టిఎంసీలు కాగా ప్రస్తుతం 148.55 టిఎంసీల నిల్వ ఉంది. సాగర్‌లో గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా శుక్రవారం సాయంత్రానికి 519.60 అడుగుల వద్ద ఉంది. గత 20 రోజుల్లో నీటి నిల్వలు దాదాపు 20 టిఎంసీలు తగ్గాయి. కుడి, ఎడమ కాల్వలకు కలిపి ప్రస్తుతం నిత్యం 16 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మిర్చి, అపరాల పంటలు కోతలకు సిద్ధంగా ఉన్నాయి. మిర్చికి చివరి తడి



సాగునీటి కోసం మూడ్రోజుల కిందట క్రోసూరు మండలంలో ఆందోళన చేస్తున్న రైతులు

అవసరం అని రైతులు చెబుతున్నారు. పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల పంటలు బెట్టకొస్తున్నాయి. ప్రధానంగా రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, కంది తదితర పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఉంది. పల్నాడు జిల్లాలో 1.20 ఎకరాలల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. జిల్లాలో 48 వేల ఎకరాల్లో వరి, మరో 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 7 వేల ఎకరాల్లో కంది, పొగాకు 12 వేలు ఎకరాలు, మినుము 5 వేల ఎకరాలు, ఇతర పంటలు 32 వేల ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం పల్నాడు జిల్లాలో మిర్చి, శనగ, మొక్క.జొన్న, జొన్న, వరి, కందితో పాటు వివిధ పంటలకు నీటి అవసరం ఏర్పడింది.

సాగర్ ఆయకట్టు పరిధిలో పెదకూరపాడు, గురజాల, వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేటతో పాటు సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలకు నీటి అవసరం పెరిగింది. కనీసం 10 రోజుల పాటు నీటి విడుదల పరిమాణాన్ని పెంచాలని రైతులు కోరుతున్నారు. గత నెల రోజులుగా ఎండ తీవ్రత పెరుగటం వల్ల చివరి భూముల్లో పైర్లు ఎండిపోతున్నాయని రైతులు

2లో

ఇన్‌ఛార్జి మేయర్‌గా సజీలా బాధ్యతలు

25న అత్యవసర సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు నగరపాలక సంస్థ మేయర్‌గా కావటి శివనాగ మనోహర్ నాయుడు ఈ నెల 15న రాజీనామా చేసిన నేపథ్యంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీలాను ఇన్‌ఛార్జి మేయర్‌గా నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి ఆమె మేయర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, టిడిపి పక్ష నాయకుడు కోవెలమూడి రవీంద్ర ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సజీలా మీడియాతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో మౌలిక వసతులైన పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలతోపాటు అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో చేపడతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటాన్న ఆమె తనకు మేయర్‌గా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఇన్‌ఛార్జి మేయర్‌కు అధికారుల పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రెగ్యులర్ మేయర్ ఎన్నికకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 25న గత మేయర్ రాజీనామా ఆమోదం కోసం అత్యవసర సమావేశం జరుగుతుందని తెలిపారు. దీనిపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చామని, సమావేశానికి ఇన్‌ఛార్జి మేయర్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సజీలాకు ఎపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, ఎల్‌ఐడిసి చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఎపిటిఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.



పంట మొత్తం లారీకెత్తి.. రూ.వెయ్యి చేతిలో పెట్టి..

ఏజెంట్ మోసంపై రైతుల ఆగ్రహం - ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి-ఈపూరు

దిగుబడి బాగా వస్తుందని నమ్మించి విత్తనాలు అంటగట్టాడు.. పెట్టుబడి కూడా రూ.20 వేలు సర్దాడు. తీరా పంట కోత దశకు రాగానే లారీ వేసుకుని వచ్చి పంటనంతా తీసుకుని ఎకరానికి రూ.వెయ్యి చొప్పున రైతుల చేతిలో పెట్టబోయాడు. తమను మోసం చేయడమే కాకుండా పంట మొత్తాన్నీ తీసుకెళ్లడంపై కడుపు మండిన రైతులు పంట లారీని అడ్డుకున్నారు.. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో జరిగిన ఘటనపై బాధిత రైతుల వివరాల ప్రకారం..

మండలంలోని ఈపూరు, కొచ్చర్ల, అంగలూరు, బొమ్మరాజుపల్లి గ్రామాల రైతులు ఏజెంట్ల ద్వారా విత్తనాలు కొని సుమారు 150 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. వీరికి విత్తనాలను కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన గురుప్రసాద్ అనే ఏజెంట్ అంటగట్టాడు. ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని నమ్మించి అమ్మడంతోపాటు పెట్టుబడి కోసం ఎకరాకు రూ.20 వేలు చొప్పున ఇచ్చాడు. ఈయన్ను నమ్మిన గ్రామంలోని 15 మంది రైతులు 50 ఎకరాల్లో సాగు మొక్కజొన్న సాగుచేశారు. పంట కోతకు రావడంతో విత్తనాలిచ్చిన ఏజెంట్ లారీతో గ్రామానికి గురువారం వచ్చి పంటను కోత కోయించి లారీల్లో ఎత్తించుకున్నాడు. తీరా లేక్కచూస్తే ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడే వచ్చింది. కొందరికైతే 8 క్వింటాళ్లే. పైగా క్వింటాళ్‌కు రూ.3500 చొప్పున పది క్వింటాళ్లకు రూ.35 వేలు వస్తుందని చెప్పాడు. అందులో తాను పెట్టుబడిగా ఇచ్చిన రూ.20 వేలు, ఎకరాకు కోతకూలి రూ.14 వేలు పోగా మిగిలిన రూ.వెయ్యిని రైతుల చేతులో పెట్టబోయాడు. అప్పటికే తాము తీవ్రంగా నష్టపోయామని ఆగ్రహంతో ఉన్న రైతులు... ఏజెంట్‌ను నిలదీశారు. 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని చెప్పావని, అందులో సగం కూడా రాలేదని, పైగా పంట కోత కూలీ ఇవ్వాలనే విషయం ముందుగా చెప్పలేదని నిలదీశారు. ఎకరా సాగుకు తమకు రూ.40 వేలు ఖర్చయితే రూ.వెయ్యి ఇవ్వడం ఏమిటని మండిపడుతూ లారీలోని తమ పంటను స్వాధీనం చేసుకున్నారు. తాము మోసపోవడంపై అధికారులు స్పందించాలని, నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

కార్మికులకు ఎగ్గొట్టిన డబ్బు ఎవరి జేబుల్లోకి

- వేతనాలు అడిగితే బెదిరింపులా.. ఎమ్మెల్యే కలుగజేసుకోవాలి
- మున్సిపల్ కార్మికుల నిరసనకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా




కార్మికుల నిరసనలో మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

పరిసరాల శుభ్రతకు పాటు పడుతున్న పారిశుధ్య కార్మికులు ప్రభుత్వ విధానాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరితో శ్రమదోపిడికి గురవుతున్నారని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. వేతనాలు చెల్లించాలని అడిగినందుకు 'మీకు వచ్చేది ఇచ్చేది అంతే.. ఇష్టమైతే రండి కష్టమైతే మానుకోండి..' అని మున్సిపల్ కమిషనర్ చెప్పడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్మికులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరసన శుక్రవారం 2వ రోజుకు చేరింది. వీరికి మద్దతుగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ నెల రోజులు పని చేస్తే 15 రోజులకే వేతనాలిస్తూ అందులోనూ కోతలు విధిస్తున్నారని, ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే అరవిందబాబు

2లో

పేరు గొప్ప- ఊరు వ్యర్థాల దిబ్బ

ప్రజాశక్తి- తాడేపల్లి



కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలు

ఎమ్‌టిఎంసి పరిధిలోని తాడేపల్లి పట్టణ పరిస్థితి పేరు గొప్ప- ఊరు దిబ్బ సామెతలా ఉంది. స్వచ్ఛత నినాదం ఇక్కడ వెక్కిరింతకు గురవుతోంది. బైపాస్ రోడ్డు అపార్ట్మెంట్ ముందు మురుగుపారుదల సౌకర్యం లేక దుర్వాసన వెదజల్లుతోంది. రెండువేల ఎకరాలకు సాగునీరు అందించే ఆంధ్రరత్న పంపింగ్ స్కీం కాల్వ వ్యర్థాలకు నిలయంగా మారింది. నిత్యం వేల మంది విద్యార్థులతో పాటు వాణిజ్య పంటలు పండించి ఇటు మంగళగిరి అటు తెనాలి తరలించే కెఎల్ యూనివర్సిటీ రోడ్డు అధ్వానంగా తయారై వెక్కిరిస్తోంది. అపార్ట్మెంట్లో నుండి వస్తున్న మురుగునీరు పోవడానికి దారి లేక దుర్గంధం వెదజల్లుతూ, దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. మురుగునంతా కృష్ణా నది,

2లో



నరసరావుపేటలో ఆపరేషన్ గరుడ

భారీస్థాయిలో ఔషధ నిల్వలు సీజ్ - గుంటూరు, తెనాలి దుకాణాల్లోనూ తనిఖీలు - అనధికార విక్రయాల గుర్తింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆపరేషన్ గరుడలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మెడికల్ షాపులు, ఏజెన్సీలపై ఈగల్ టీం ఐజి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పల్నాడు రోడ్డులోని మెడికల్

2లో



రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.24 (శనివారం - సాయంత్రం)

సహర్ : 4.54 (ఆదివారం - ఉదయం)

పైర్లకు నీటి ఎద్దడి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చెందుతున్నారు. గత నెల రోజులుగా రైతు సంఘాలు వివిధ స్థాయిలో నీటి ఎద్దడిపై ఆందోళన చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో సాగునీటి ఎద్దడిపై గురువారం అసెంబ్లీలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడారు. వారాబందీ వల్ల సమస్యలు పెరిగాయని, ఏప్రిల్ చివరి వరకు పంటలకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లా పరిధిలోని తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో రబీ పంటలకు నీటి అవసరం పెరిగింది. ప్రధానంగా మేడికొండూరు, తాడికొండ, కాకుమాను, పెదనందిపాడు, పెదకాకాని మండలాల్లో జొన్న, మొక్కజొన్న, శనగ పైర్లకు నీరు అవసరమని రైతులు చెబుతున్నారు.

పేరు గొప్ప- ఊరు వ్యర్థాల దిబ్బ

(మొదటి పేజీ తరువాయి)



బకింగ్‌హామ్ కెనాల్‌లోకి వదులుతుండగా కొన్నిచోట్ల మోటార్ల ద్వారా తోడించి బయటకు పంపుతున్నారు. మద్యం ఏరులై పారుతున్నా తాగునీరు కటకటగా ఉంది. 30 అడుగుల్లో మంచినీరు బడే బోర్లలో కలుషిత నీరు రావడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోర్ల నుండి కలుషిత నీరు కలుషిత నీరు రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన చేపలు, మాంస విక్రయిస్తుండగా ఆ వ్యర్థాలూ పంట కాల్వల్లోకే వస్తున్నాయి. పశుసంపద ఉన్నా వాటికి సరైన వైద్యసదుపాయాలు లేవు. కుంచనపల్లి, మెల్లెంపూడి, పాతూరు, గుండెమెడ, చిరావూరు గ్రామాల్లోని పొలాలు వ్యర్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతూ రైతులు పనులు చేసుకోవడానికి వీలవడం లేదు. ఈ సమస్యలేమీ పట్టని ప్రభుత్వాలు, అధికారులు పన్నులు మాత్రం విపరీతంగా పెంచుతున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు.

కార్మికులకు ఎగ్గొట్టిన డబ్బు ఎవరి జేబుల్లోకి

(మొదటి పేజీ తరువాయి)

జోక్యం చేసుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. 35 మంది కార్మికులకు ఆప్కాస్‌లో ఆరేళ్లుగా పేర్లు నమోదైనా బదిలీ కార్మికులంటూ వేతనాలు సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. మిగిలిన కార్మికులతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ మినహాయిస్తున్నప్పటికీ వారితో పాటు వేతనాలు ఇవ్వాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, ఇక్కడి సమస్యను రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ పరిపాలన అధికార దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, నాయకులు జీవరత్నం, వీరకుమార్, నరసింహారావు, నవీన్, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్‌బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

నరసరావుపేటలో ఆపరేషన్ గరుడ

(మొదటి పేజీ తరువాయి)

షాపులు, బరంపేటలోని భవ్యశ్రీ మెడికల్ ఏజెన్సీలలో తనిఖీలు చేశారు. భవ్యశ్రీ మెడికల్ గోడౌన్‌లో అనుమతులు లేకుండా భారీ స్థాయిలో ఔషధాలు నిల్వ ఉంచినట్టు గుర్తించి సీజ్ చేశారు. తనిఖీల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మంగమ్మ, పద్మ, విజిలెన్స్ ఏఈ శివన్నారాయణ, ఎఫ్ఆర్ఓ సైదులు పాల్గొనగా నరసరావుపేట రూరల్ సిఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మత్తు కలిగించే ఔషధాలను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై గుంటూరు, తెనాలిలోని పలు దుకాణాలపై పోలీసులు, ఔషధ నియంత్రణ శాఖ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. గుంటూరులోని రెండు దుకాణాల్లో, తెనాలిలోని ఒక దుకాణంలో వైద్యుల అనుమతి లేకుండా మందులు విక్రయించినట్లు గుర్తించారు. మత్తు కలిగించే ఆల్ప్రాజోలమ్ వంటి ట్యాబ్లెట్స్ కొంత మంది యువకులు ఇటీవల విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు వార్తలు రావడంతో ఈగల్ విభాగం ఐజి ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

భార్యకు తీవ్ర గాయాలు



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెంది భార్యకు తీవ్రగాయాలైన ఘటన మండలంలోని కరాలపాడు అడ్డ రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని పెదగార్లపాడు గ్రామానికి చెందిన రోశయ్య(35)తన భార్య మేరి కుమారి కలిసి కరాలపాడులోని బంధువుల గృహ ప్రవేశానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కరాలపాడు సమీపంలోని అడ్డరోడ్డు వద్ద కారు ఢీకొనడంతో దంపతులిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో రోశయ్య చనిపోయాడు. మేరి కుమారికి చికిత్స అందిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బైకులు ఢీ - ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన నారాకోడూరులోని తెనాలి రోడ్డులో రైస్‌మిల్ వద్ద జరిగింది. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించి క్షతగాత్రులను 108 ద్వారా గుంటూరుకు తరలించారు. క్షతగాత్రుల్లో ఎస్‌కె సుభాని, ఎస్‌కె షఫీ వేజెండ్ల గ్రామానికి చెందినవారు కాగా ఎ.రాజా వివరాలు తెలియాల్సి ఉంది.

ఉత్తమ సేవా పురస్కారానికి అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు ఎంపిక

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉగాది పురస్కారం-2025కు గాను ఉత్తమ సేవ పతకం అవార్డును పిడుగురాళ్ళ అగ్నిమాపక అధికారి కె.శ్రీనివాసరావు ఎంపికయ్యారు. 2018లో కూడా ఆయన ఉత్తమసేవా పరుస్కారం అందుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కలెక్టర్ల చేతుల మీదుగా మూడు సార్లు అవార్డులు అందుకున్నారు. గత సంవత్సరం పల్నాడు జిల్లా కలెక్టర్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రశంశా పత్రాలు అందుకున్నారు. వివిధ రకాల అగ్ని ప్రమాదాల నియంత్రణలో పాల్గొన్నందుకు, అనేక రకాల రెస్క్యూ ఆపరేషన్‌లలో పాల్గొని ప్రజలను రక్షించినందుకు 8 సార్లు క్యాష్ అవార్డులు తీసుకున్నారు. 2024లో ఒకర్ని, 2025లో 9 మందిని కోటప్పకొండ కెనాల్‌లో కొట్టుకుపోతుండగా కాపాడారు. గతంలో ముప్పాళ్ళ కాలువలో పడిపోయిన వ్యక్తిని రక్షించారు.

ఆత్మరక్షణ, పోక్సో చట్టాలపై సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో శుక్రవారం సెల్ఫ్ డిఫెన్స్ పోక్సో చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రధాన సీనియర్ సివిల్ న్యాయ అధికారి కె.మధుస్వామి పోక్సో చట్టంపై క్షుణ్ణంగా ఉచిత న్యాయ సహాయం పొందే విధివిధానాలను వివరించారు. విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా సంకోచించకుండా డయల్ 100కు గాని, స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థలో గాని సంప్రదించాలన్నారు.విద్యార్థి దశలో కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేలా కషి చేయాలని విద్యార్థినులకు అవసరమయ్యే అనేక చట్టాలను వివరించారు. 1వ పట్టణ ఎస్ఐ అరుణ మాట్లాడుతూ మహిళల భద్రతకు శక్తి యాప్ ఒక రక్షణ కవచమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,బాలికలు భద్రతకై ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన శక్తి యాప్ ప్రతి మహిళ చరవాణిలో నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలన్నారు. న్యాయ అధికారి మధు స్వామి వసతి గృహంలోని పారిశుధ్యం ,సౌకర్యాలు ఆహారం నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. వసతి గృహ సిబ్బందికి విద్యార్థినిల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు, వసతి గృహ నిర్వాహకులు ఎన్ జయప్రద, జయలక్ష్మి, వసతిగృహ సిబ్బంది, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



వ్యర్థాల నిర్వహణపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు :మండలంలోని ప్రత్తిపాడు, తిక్కిరెడ్డిపాలెం, ఈదులపాలెం, గొట్టిపాడు, గనికపూడి, తుమ్మలపాలెం, నడింపాలెం పంచాయతీల కార్యదర్శులు, క్లాప్ మిత్రా సిబ్బంది మరియు షెడ్ మిత్రా సిబ్బందికి తుమ్మలపాలెం పంచాయతీ ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ నందు గల లోకల్ ట్రైనింగు సెంటర్‌లో నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. తుమ్మలపాలెం సర్పంచ్ చల్లా నాగ మల్లీశ్వరి అధ్యక్షత వహించగా పలు అంశాలపై రిసోర్స్ పర్సన్లు వివరించారు. ఇళ్ళ నుండి సేకరించిన వ్యర్థాల నుండి తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసే ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించారు. వ్యర్థాల నుండి సంపద తయారీ గురించి చెప్పారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి జి.రవికుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, తుమ్మలపాలెం కార్యదర్శి షేక్.ఖాజా పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ : విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో భవన ఆవరణలో 83వ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. చిరంజీవి గంగినేని ఆదిత్య పుట్టినరోజు సందర్భంగా చిన్నారి తాతయ్య గంగినేని వెంకటేశ్వర్లు జయమ్మ దంపతులు, చిన్నారి తల్లిదండ్రులు జి. మునిస్వామి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భువనగిరి సుబ్రహ్మణ్యం హను మంత రావు, జి నాగేంద్రుడు, అవ్వారు కోటేశ్వరరావు, వైవి సుబ్బయ్య శర్మ, బి.పి.ఎస్. సుందర్రావు, రాఘవయ్య, శేషయ్య, నారాయణ రావు,ఎ రామలింగేశ్వరరావు, కృష్ణమూర్తి, గోపి, ఎం.వి శర్మ, హసన్, దుబ్బల దాసు, శంకర్రావు, దీక్షితులు, ఆది రాములు, కే. వెంకటేశ్వర్లు, మస్తాన్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యువతకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, హెచ్‌సిసి ఎల్-స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ వి 204ఎ డిస్ట్రిక్ గవర్నర్ మునగాల చిరంజీవి తెలిపారు. క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించేందుకు ఆయన శుక్రవారం మాచర్ల విచ్చేశారు. విలేకరులతో మాట్లాడుతూ శిక్షణలో చేరే నిరుద్యోగులు ఐటిఐ, డిప్లమో లేదా ఇంటర్ లేదా డిగ్రీ విద్యార్హత కలిగి, 18 నుండి27 సంవత్సరాల వయసు గలవారు అర్హులన్నారు. సోలార్ పివి ఇన్‌స్టేషన్, ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్, ఇండస్ట్రియల్ వెల్డర్, ఫైప్ ఫిట్టర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, కోర్సు వ్యవధి మూడు నెలలు అని, ఉచిత వసతి, భోజనం శిక్షణ 100 శాతం ప్లేస్‌మెంట్‌కు అవకాశం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు దరిశి శ్రీనివాస గుప్తా 9848122242 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. జోన్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సమస్యల పరిష్కారానికై బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ చర్చలు జరిపిన నేపథ్యంలో ఈ నెల 24, 25 తేదిల్లో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను వాయిదా వేస్తున్నట్లు అసోసియేషన్ నాయకులు అశోక్‌బాబు శుక్రవారం తెలిపారు. సమస్యల పరిష్కారానికి 9 బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఐక్యంగా యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌గా ఏర్పడి దేశవ్యాప్త సమ్మెను తలపెట్టాయి. ఉద్యోగుల ప్రధాన సమస్యలపై జరిగిన చర్చల్లో సానుకూలత వ్యక్తం చేయటంతో సమ్మెను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారులు తమ సేవలను వినియోగించుకోవాలని సంఘ నాయకులు కోరారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ జీవన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని పల్నాడు జిల్లా ఖజానా అధికారి కె.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 96 శాతం మంది సమర్పించారని, మిగిలిన వారు తక్షణమే జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా సమర్పించాలని కోరారు. పత్రం సమర్పించే సందర్భంలో ఏమైనా సాంకేతిక సమస్యలెదురైనా, వృద్ధాప్యంతో కదలలేని స్థితిలో ఉన్నా, అనారోగ్య స్థితిలో ఉన్నవారు సంబంధిత ఖజానా కార్యాలయ సిబ్బంది సహాయంతో మాన్యువల్‌గా సమర్పించాలని పేర్కొన్నారు.

ఎకరం విస్తీర్ణంలోని చెట్లు దగ్ధం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులో శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రైతు చెన్నుపాటి శ్రీనివాసరావుకు చెందిన జామాయిల్ తోటలో మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఎకరం విస్తీర్ణంలోని రూ.60 వేల చెట్లు బూడిదయ్యాయి. చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. లీడింగ్ ఫైర్‌మెన్ ఆర్.మాణిక్యారావు, ఫైర్‌మెన్ పవన్‌కుమార్, డ్రైవర్ ఆపరేటర్ కెవిఎస్. రాజు, హోంగార్డ్ వై.మల్లికార్జునరావు కలిసి మంటలను అదుపు చేశారు. కాల్చిన సిగరెట్ పడేయడంతో ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

తపాలా కార్యాలయానికి నేడు శంకుస్థాపన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక ప్రధాన తపాలా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు శంకుస్థాపన చేస్తారని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి శుక్రవారం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పోస్టల్ శాఖకు చెందిన 48 సెంట్లలో రూ.2.60 కోట్లతో భవనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సంబంధిత స్థలాన్ని పోస్ట్ మాస్టర్ జనరల్ డియస్ వి ఆర్ మూర్తితో కలిసి పరిశీలించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దారు కిరణ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చటానికి ప్రభుత్వ పరంగా తమ వంతు కృషి చేస్తున్నామని, స్వచ్ఛంద సంస్థలు, దాతలూ ముందుకు వచ్చి వీలైనన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ పనులు మీద గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చటానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.



పత్రిక ప్రకటన

M/s.Home First Finance Company India Ltd., Guntur - Guntur Branch తరపున ప్రజలకు నోటీసు ఇవ్వబడుతున్నది. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిజేసిన శ్రీమతి పఠాన్ షామా బేగం గారి పేరుతో నమోదు కాబడిన స్థిరాస్తి కి సంబంధించిన ఒరిజినల్ విక్రయ దస్తావేజున్నూ మరియు ట్కైటిల్ డీడ్ లను మా వద్ద సెక్యూరిటీ ద్వారా మా వద్ద డిపాజిట్ చేయబడిన ఈ క్రింది ఆస్తి యొక్క ట్కైటిల్ దస్తావేజులు గుర్తించబడలేదు.

1) ది.27.04.2019వ తేదీన ముప్పా నర్మదా దేవి గారి తరపున డి.ఎ.జి.పి.ఏ ఏజంటు మూల్పూరి వేణు బాబు మరియు 1) పల్లపోతు నాగబాబు 2) పల్లపోతు ప్రణీత గారల మధ్య కొరిటెపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.1846/2019 రుగా రిజిష్టరు కాబడినది.

2) ది.29.04.2019 వ తేదీన 1) పల్లపోతు నాగబాబు 2) పల్లపోతు ప్రణీత గారలు మరియు హెూమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గారల మధ్య మేమోరాండమ్ ఆఫ్ డిపాజిట్ ఆఫ్ ట్కైటిల్ డీడ్ ను శ్రీ కొరిటెపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.1857/2019 రుగా రిజిష్టరు కాబడినది.

పై తెలిపిన డాక్యుమెంట్లకు సంబంధించి ఎవరైనను స్వాధీనములోనికి వచ్చిననూ /లేక అందులో ఏవైరైననూ / సదరు డాక్యుమెంట్లు ఎక్కడ ఉన్నవో తెలిసినట్లయితే, దయచేసి దిగువ తెలిసిన చిరునామాకు వెంటనే తెలియజేయమని కోరుతున్నాము.

పై తెలిపిన డాక్యుమెంట్లను గురించి ప్రజలను హెచ్చరించునది ఏమనగా, పై పేర్కొన్న డాక్యుమెంట్లను తీసుకున్న వ్యక్తి గాని, సదరు డాక్యుమెంట్ల లావాదేవీలు జరిగించే ఏ వ్యక్తి అయినా వారి స్వంత బాధ్యత మరియు బాధ్యతలు (క్రిమినల్ చర్యలతో సహా) వహించగలరు మరియు అటువంటి అనధికార వ్యవహారం కారణంగా అటువంటి వ్యక్తి(లు) కలిగి ఉన్న ఏమైనా జరిగే నష్టములకు నా క్లయింట్ ఏ విధంగానూ బాధ్యత వహించదు. ఈ తేదీ నుండి 15 రోజులలోపు ఎటువంటి సమాచారం అందకపోతే, నా క్లయింట్ తదుపరి చర్య తీసుకోవడానికి ముందుకు వెళతారు మరియు సంబంధిత అధికారులకు పత్రాల యొక్క సర్టిఫైడ్ కాపీల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడమైనది.

కాసు వెంకట రెడ్డి, అడ్వకేట్
డోర్ నెం.6-14-13, 3వ ఫ్లోర్,
14/3 అరండల్‌పేట,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522002.

IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE, GUNTUR
O.S. No. 145/2021

Between :
M/s Royal Infra Developers
Rep. by its Managing Partner
Kolli Srikanth & another .... Plaintiff's
AND
Kallam Ravi Shekar Reddy and others
.... Defendants

D5 : Avuthu Lakshmi Prasanna, W/o Alla Manikanta Reddy, R/o Door No. 2-3, Valabhapuram Village, Kollipara Mandal, Guntur District.

పై నెంబరు ఓ.యస్. 145/2021లో మీరు 5వ ప్రతివాది అయివున్నారు. శ్రీ కోర్టువారు అనేకసార్లు కోర్టు మరియు ఆర్.పి. ద్వారా మీకు సమన్లు పంపినను తీసుకోనందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు/సమన్లు నిమిత్తం ఆర్డరు వేసి ఉన్నందున ది. 11-4-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 11-4-2025

అట్లూరి శివరామకృష్ణారెడ్డి,
అట్లూరి కీర్తిరెడ్డి,
దంటు వెంకటరెడ్డి,
చల్లా పూర్ణచంద్రశేఖర్‌రెడ్డి,
గుండుబోలు హారిక,
వాది తరఫున న్యాయవాదులు, గుంటూరు.
సెల్ : 9553051515, 9848829388

IN THE COURT OF THE HON'BLE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S. No. 124 /2022

Between :
Canara Bank, Gandhi Chowk, Tenali
......Plaintiff
And
1. Rasabattula Venkata Vijaya Lakshmi W/o. Vinay Pavan Kumar, Aged about 32 years, Occ: Business, D.No. 7-5-21, Lecturers Colony, Ganganammapet,Tenali.
2. Rasabattula Vinay Pavan Kumar S/o. Mallikarjuna Rao, D.No. 7-5-21, Lecturers Colony, Ganganammapet, Tenali.

...... Defendants

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం. 124/2022 లో మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.01-04-2025న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.01-04-2025న ఉదయం గం.10.30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

తెనాలి.
వాయిదా తేది: 01-04-2025
తేది : 19.03.2025

గొరికపూడి బాబూరావు
వాది తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ నెం : 94407 40044

CHANGE OF NAME

I,SUDHARANI JARUGULA (Old Name), W/o.VINODBABU JARUGULA, resident of House No. 6-35-1, JALADI VILLAGE, EDLAPADU, PALNADU, PIN: 522233, ANDHRA PRADESH.

I Have changed my name as **SUDHARANI BATHULA**(New Name), W/o.**VINOD BABU JARUGULA,**

Hereafter my name is known as **SUDHARANI BATHULA**(New Name), **W/o.VINOD BABU JARUGULA.**

CHANGE OF NAME

I, **POOJITA VANAMA (Old Name), D/o. Suresh Kumar Vanama** R/o D. No. 16-7-333, Flat No 002, Temple View Apartment, Vikas Nagar 10th Lane, Guntur 522006, Guntur District, have changed my name from **POOJITA VANAMA (Old Name)** to **VANAMA PUJHITHAA (New Name)**. Hence forth I will be known as **VANAMA PUJHITHAA** for all purposes.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నెక్కల్లు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 01/2025/టెండర్ పోస్ట్/2025-26 **తేది: 21 /03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము నెక్కల్లు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-03-2026 వరకు స్వీపర్లుగా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 20255-2026 ఆర్థికసంవత్సరమునకు అవసరమైన pws సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
6.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) యం.సాయినాగేంద్ర
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, నెక్కల్లు

గ్రామ పంచాయితీ కార్యాలయము, పెదపరిమి
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 04/2025 గ్రామపంచాయతీ టెండర్ పోస్ట్ /2025-26 **తేది: 21 /03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము పెదపరిమి గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారుని కి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు. ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	200/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) యం.శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, పెదపరిమి

గ్రామ పంచాయితీ కార్యాలయము, ఉద్దండరాయునిపాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 03/2025 **తేది: 21/03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము ఉద్దండరాయునిపాలెం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు. ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 20255-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన pws సామాన్లు సప్లయ్ చేయుట	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) కె.దీప్తి, పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, ఉద్దండరాయునిపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయము, నేలపాడు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 03/2025 **తేది: 21 /03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము నేలపాడు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 20255-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన pws సామాన్లు సప్లయ్ చేయుట	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) కె.దీప్తి
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, నేలపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము, బోరుపాలెం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 03/2025 **తేది: 21 /03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము బోరుపాలెం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-03-2026 వరకు టెండర్ పోస్టు	
	1. PWS స్కీమ్ మోటార్ ఆపరేటర్ -01	100/-
	2.స్వీపర్ కం డ్రైన్ క్లీనర్- 01	100/-
	3.ఎలక్ట్రీషియన్ -01	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 20255-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరంనకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) ఎన్.ఎల్.ఎం. వెంకటకుమార్
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, బోరుపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయము, దొండపాడు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 01/2025 **తేది: 21 /03/2025**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలము దొండపాడు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-03-2026 వరకు టెండర్ పోస్టు	
	1.డ్రైవరు కం ఆపరేటర్ -01	100/-
	2. స్వీపర్ కం డ్రైన్ క్లీనర్- 01	100/-
	3. ఎలక్ట్రీషియన్ -01	100/-
	4. PWS స్కీమ్ ట్యాంక్ వాచ్ మెన్-01	100/-
	5. TIDCO ట్యాంక్ వాచ్ మెన్-01	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 20255-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన pws సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన ఎలెక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట (శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు నిర్దేశించిన రేట్లు ప్రకారం)	200/-

(సం॥) ఎన్.ఎల్.ఎం. వెంకటకుమార్,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, దొండపాడు

ఏడేళ్లలో పెరిగింది రూ.వెయ్యి మాత్రమే!

కనీసం వేతనం రూ. 26 వేలివ్వాలి - ఆశాల సమస్యలపై డిఎంహెచ్‌ఒకు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైద్యారోగ్య శాఖలో విశేష సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు, పెన్షన్ సదుపాయం కల్పించాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్‌ఒ) డాక్టర్ బి.రవికి యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.చంద్రకళ, డి.శివకుమారి శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, దీర్ఘకాలంగా పని చేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మృతి చెందిన ఆశాల కుటుంబాలను ఆదుకోవాలని, మట్టి ఖర్చులు ఇవ్వాలని, గ్రూపు ఇన్సూరెన్స్, ఇఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్ ఏర్పడి 20 ఏళ్లయినా కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. గడిచిన ఏడేళ్లలో ఆశాలకు వేతనం రూ.వెయ్యి మాత్రమే పెంచారని ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసి పని భారం తగ్గించాలని, పారితోషికం లేని పనులు చేయించొద్దని డిమాండ్ చేశారు. ఆశాలకు ఆస్పత్రులలో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రసూతి సెలవులు అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనంతో కూడిన సాధారణ, 6 నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రత్నకుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వైసిపిలో దక్కని గౌరవం టిడిపిలో అయినా దక్కాలి

మర్రి రాజశేఖర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మర్రి రాజశేఖర్‌కు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానాన్ని, గౌరవాన్నే కల్పించారని, పార్టీ కష్టకాలంలో ఉండగా విడిచి వెళ్లడంపై ఆయనే ఆత్మ విమర్శ చేసుకోవాలని మాజీ మంత్రి విడదల రజినీ అన్నారు. స్థానిక తన నివాసంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. చెప్పిన విధంగా మర్రి రాజశేఖర్‌కు జగన్ ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడమే కాకుండా పార్టీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ పదవినీ ఇచ్చారని గుర్తు తెచ్చుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై శాసన మండలిలో మాట్లాడలేదని, పైగా ఇప్పుడు రాజీనామా చేసి ఆ సీటు అధికార పార్టీకే వెళ్లేలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. జగన్ ఆదేశాల మేరకే తాను చిలకలూరిపేటలోగాని, గుంటూరులోగాని పోటీ చేశానని, వైసిపిలో దక్కలేదని చెబుతున్న గౌరవం రాజశేఖర్‌కు టిడిపిలో అయినా దక్కాలని ఆశిస్తున్నాని వ్యాఖ్యానించారు.



విలేకర్లతో మాట్లాడుతున్న విడదల రజిని



ఎన్ఇసి కళాశాలలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యాజమాన్య విద్య ద్వారా సువర్ణావకాశాలు అనే అంశంపై నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం వర్క్‌షాపు నిర్వహించారు. డైనమిక్స్ ఆఫ్ బిజినెస్ ఎడ్యుకేషన్ అంశంపై గోవా విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ బి.రమేష్ మాట్లాడారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్‌చైర్మన్ చక్రవర్తి, సెక్రటరీ రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, డాక్టర్ పి.పట్టాభిరామ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన అప్పారి వెంకటస్వామి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన అప్పారి వెంకటస్వామి జీవితం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు అన్నారు. అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. మోహనరావు మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతంలో వెంకటస్వామి కృషి మరువలేనిదన్నారు. తన 18 ఏళ్ల సర్వీసుని త్యాగం చేసి ఉపాధ్యాయ ఉద్యమాన్ని పటిష్టం చేశారని చెప్పారు. ఇతర నాయకులు మాట్లాడుతూ హెచ్‌ఎస్‌ఎ పెంపు, ఎఎఎస్ సాధించడం, అప్రెంటీస్ రద్దు, 2002 డిడీఎస్సీ అభ్యర్థులకు ఓపిఎస్ సాధించడంలో వెంకట స్వామి కృషి ఉందన్నారు. ముందుతరం నాయకుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, సిపిఎస్ రద్దయ్యే వరకూ పోరాడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవధ్యక్షులు షేక్ ఖాసింపీరా, నాకకులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి, కె.తిరుపతిస్వామి, ఎ.శ్రీనివాసరావు, పి.సత్యానందరావు, డి.ఎన్.ఎస్ మూర్తి, వై.శ్రీనివాసరావు, ఎం.బ్రహ్మం, కె.రవి చంద్రశేఖర్, సాయి, గోవిందరాజులు నాయక్, అన్వర్ బాష, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

కుటుంబంలో ఓటర్లందరికీ ఒకే పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి - పెదకూరపాడు : ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 1100 ఓట్లు దాటితే మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈఆర్‌ఓ ఉమాదేవిని కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఒక కుటుంబంలోని ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని తహశీల్దార్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఎంఆర్‌పికి మించి అమ్మితే జరిమానా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో పలు దుకాణాలలో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఎన్.శివశంకర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. కొందరు వ్యాపారస్తులు కూల్ డ్రింక్ బాటిల్ మీద ఉన్న ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నందున కేసులు నమోదు చేశారు. ఎంఆర్‌పికి మించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకసారి కేసులు నమోదు చేసిన దుకాణదారులు మరోసారి నిబంధనలు మీరి పట్టుబడితే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఏపీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, ఉపకార్యదర్శి కె.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పి4 సర్వేలో మెజార్టీ అభిప్రాయాలను ప్రభుత్వానికి చెబుతాం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వం చేపట్టిన పి 4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం) లక్ష్యం మేరకు గ్రామాల్లో బాగా వెనుకబడిన వారిని గుర్తించి వారి అభ్యున్నతికి అధికారులంతా బాధ్యతాయుతంగా పని చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. పి4 విధానంపై స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్‌తో అర్థగణాంకా శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణలో అందురూ పాలుపంచుకోవాలని, మెజారిటీ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలుపుతామని చెప్పారు. అట్టడుగు కుటుంబాల వివరాలు తీసుకొని ఉన్నతంగా స్థిరపడిన వారి సహకారంతో వారి ఉన్నతికి చేయూతనిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటులో సహకరించి భూములిచ్చిన రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పి4 సర్వేపై ప్రజలలో అవగాహన కల్పించి ఎక్కువ మంది సర్వేలో పాల్గొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అర్థగణాంకాధికారి శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ ఎడి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పనులు చూపంలో విభేదాలు వద్దు

అవినీతి, రాజకీయ విభేదాలకు తావులేకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, కూలీలందరికీ ఉపాధి కల్పించాలని కలెక్టర్లకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. పల్లె పండగ, పంట కుంటలు, ఉపాధి హామీపై ప్రిన్సిపల్ సెక్రటరి శశి భూషణ, కమిషనర్ తేజతో కలిసి కలెక్టర్లతో వీదియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. నరసరావుపేట కలెక్టరేట్ నుండి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె పండుగలో వచ్చిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. పంట కుంటలు, మినీ గోకులాలు, సిసి రోడ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఉపాధి హామీ కూలీలలకు వేతనం పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, డిపిఒ భాస్కరరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీ పాల్గొన్నారు.



పి4 సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

27న ఆరు గ్రామాల్లో ఉపసర్పంచ్ ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో 6 గ్రామాల్లో ఈ నెల 27న ఉపసర్పంచుల ఎన్నిక జరుగుతుందని ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తపల్లి, అన్నవరప్పాడు, తురుమెళ్ల, వడ్లమూడివారిపాలెం, అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాల్లో 27న ఉదయం 10 గంటల నుండి ఎన్నికలు ఉంటాయని, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొనాలని కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమృత్ పథకానికి సంబంధించిన ఇంటర్ కనెక్షన్ పనులు, పైప్‌లైన్ల లీకేజీ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు, సిబ్బందితో చర్చించామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వెంటనే పైపులైన్ల మరమ్మతులు చేపడతామని, అధికారులు, కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి సూచించామని చెప్పారు.

నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశం శనివారం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు శుక్రవారం తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో ఉదయం 11 గంటలకు చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని, కౌన్సిల్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.



అరవిందబాబుకు బహుమతి అందజేస్తున్న సిఎం చంద్రబాబు

ఎమ్మెల్యే అరవిందబాబుకు బహుమతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాటక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు బహుమతి లభించింది. దీన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అందించి అభినందించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కుల, మతాలకతీతంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలు కాపాడబడతాయని పల్నాడు జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు అన్నారు. నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ (పరిపాలన) జెవి సంతోష్, డిఎస్‌పి కె.నాగేశ్వరరావు, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపినాథ్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజి

ముఖ్యమంత్రి గారూ...అబద్ధాలు చెప్పడం తగునా...

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

ప్రజాశక్తి- తాడేపల్లి

ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు అందులో చంద్రబాబు లాంటి అనుభవం కలిగిన వారు అబద్ధాలు మాట్లాడటం తగునా అని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ ప్రశ్నించారు. సిపిఎం పట్టణ కమిటీ, విస్తృత సమావేశం శుక్రవారం తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్ లో కొట్టే కరుణాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నేతాజీ మాట్లాడారు. అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందాలను కుదుర్చు కున్నామని, రెండున్నర లక్షలు ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పటం పచ్చి అబద్ధం అని విమర్శించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు దొరకడం లేదని ప్రశ్నించారు. ఒక పింఛన్ పెంపుదల తప్ప మిగతా పథకాలు ఏవీ అమలు చేయ లేదన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. రైతులకు ఇస్తానన్న రూ.20వేల సాయం కూడా ఇంతవరకు అందలేదని చెప్పారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం పెట్టిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఒక ఉద్యోగం అయినా ఇచ్చారని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా రేషనైజేషన్ పేరుతో ఉన్నవాళ్ల సర్దు బాటు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జటిలమైన సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాల సమస్య అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు శివశంకరరావు, వేముల దుర్గారావు పాల్గొన్నారు.

బకాయిలు విడుదలపై ఎపిజిఇఎ హర్షం

ప్రజాశక్తి-గుంటూరు : ఉద్యోగులకు బకాయిలు రూ.6,200 కోట్లు విడుదలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులకు చెల్లించాల్సిన సుమారు రూ.25వేల కోట్లకుగాను ప్రభుత్వం నేడు పెండింగ్ బకాయిలకు రూ.6200 కోట్లు విడుదల చేసిందన్నారు. అలాగే ప్రతినెలా ఉద్యోగులకు పెండింగ్ బకాయిలపై షెడ్యూల్ విడుదల చేయాలని, 12వ వేతన సవరణ కమిటీని ఏర్పాటు చేయాలని, ఐ.ఆర్ 28 శాతం తక్కువ కాకుండా ప్రకటన చేయాలని, మూడేళ్ల నుండి పెండింగ్‌లోఉన్న సరెండర్ లీవు బిల్లు కూడా చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

రుణాల మంజూరుకు పశుపోషకుల నుండి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు : దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న పశు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం పశు పోషకులు, గొర్రెలు, మేకలు పెంపకందారులకు దాణా, వసతి, ఇతర అవసరాల నిమిత్తం రూ.2 లక్షలు, గరిష్టంగా రూ.3 లక్షలు రుణ సదుపాయం అందుబాటులో ఉందని పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పశుపోషకులు 7శాతం వడ్డీతో రుణ సదుపాయం పొందవచ్చన్నారు. ఇంతవరకు పశువైద్యుల నుండి వివిధ బ్యాంకులకు లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా 3533 దరఖాస్తులు అందజేయగా 2032 దరఖాస్తులు అర్హతగా గుర్తించి, రూ.14.93కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని 12 బ్యాంకుల్లో అత్యధికంగా యూనియన్ బ్యాంకు 914 పశు పోషకులకు కిసాన్ క్రెడిట్ కార్డులను మంజూరు చేసి రూ.6.35 కోట్ల రుణాలు మంజూరు చేసిందన్నారు. క్రెడిట్ కార్డులు పొందాలనుకునే పశుపోషకులు వెంటనే దగ్గరలోని పశు వైద్యాధికారుల ద్వారా దరఖాస్తులను పంపించాలని కోరారు.

ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాలు ఉంటున్నాము

ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇప్పించాలని సిపిఎం బృందానికి పేదలు వినతి

మంగళగిరిలో ప్రజాచైతన్య యాత్రను ప్రారంభించిన పాశం రామారావు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలో మూడు రోజులు పాటు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం మంగళగిరి పట్టణంలోని మూడో వార్డులో ప్రారంభమైంది. ప్రజా చైతన్య యాత్ర ను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామా రావు ప్రారంభించి మాట్లాడారు. ప్రధానంగా మంగళగిరి పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఈ నియోజకవర్గంలో పర్యటించి అనేక పర్యాయములు గెలిచిన వెంటనే ఇళ్ల పట్టాలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. ఇటీవల 5000 మందికి మాత్రమే ఇస్తానని చెప్పడం సబబు కాదని అన్నారు. నియోజకవర్గంలో 22 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభ్యంతరాలు ఉన్న భూములను అభ్యంతరాలు తొలగించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. నాలుగో వార్డులో కూడా ప్రజా చైతన్య యాత్ర జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మికుడు సాంబశివరావు చైతన్య యాత్ర బృందంకు ఇంటిలో కరెంట్ బిల్లును పరిశీలించగా వినియోగించిన విద్యుత్ రూ.78, ఇతర చార్జీల పేరుతో రూ.148 అదనంగా భారం మోపారని సాంబశివరావు తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా గండాలపేటలో దేవాదాయ భూమిలో ఇల్లు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఇంతవరకు పట్టాలకు నోచుకోలేదని ఆ ప్రాంత ప్రజలు వాపోయారు. నాలుగో వార్డు ఎస్టి కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులు చేయకపోవడం వలన ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. మూడో వార్డులో కొండ పై ప్రాంతంలో మెయిన్ డ్రైన్ నిర్మాణం లేకపోవడం వలన వర్షం పడ్డప్పుడు ఇళ్లకి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కొండపై భాగంలో మెయిన్ డ్రైన్ నిర్మాణం చేసి, గౌతమ్ బుద్ధ రోడ్డు డ్రైన్ కు అనుసంధానం చేయాల్సి ఉందని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. అర్హులైన వారికి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్స్, రేషన్ కార్డులు ఇవ్వడం లేదని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, పట్టణ నాయకులు ఎస్ గణేష్, ఎం నాగేశ్వరరావు, జే బ్రాహ్మణి, టి శ్రీరాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆర్ వేణు, ఎస్ కోటేశ్వరరావు, ఎస్ చైతన్య పాల్గొన్నారు.



మంగళగిరిలో ప్రజాచైతన్య యాత్రను ప్రారంభించి పాల్గొన్న పాశం రామారావు



సిపిఎం నాయకులకు సమస్యను తెలుపుతున్న స్థానికుడు

పాత మంగళగిరిలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సిపిఎం ప్రజా చైతన్య యాత్రకు ప్రజాసమస్యలు వెల్లువెత్తాయి. డ్రైనేజీ సమస్య, ఇల్లు లేక ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉంటున్న దుస్థితి, తల్లికి వందనం, చేనేతకు ఆసరా వంటి పథకాలు అమలు చేయకపోవడం వల్ల అనేక భారాలు పెరిగే ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పట్టణ కార్యదర్శి వి జవహర్లాల్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.




సమస్యలు తెలుసుకుంటున్న పి బాలకృష్ణ తదితరులు

సాగునీరు లేదు.. తాగునీరు రాదు

సిపిఎం నాయకుల ఎదుట మహిళల ఆవేదన

ప్రజాశక్తి - మేడికొండూరు

వేసిన పంటలు బతకాలంటే సాగునీరు ఇవ్వాలని, మండుతున్న ఎండల్లో తాగునీరుకూడా రాక ఇబ్బందులు పడుతున్నామని, గిట్టుబాటు ధరలు లేక పత్తి, మిర్చి పంటలో తీవ్రంగా నష్టపోయామని సమస్యలను పరిష్కరించేలా చూడాలని సిపిఎం బృందానికి గ్రామస్తులు, ఎస్‌సి కాలనీ వాసులు తెలిపారు. శుక్రవారం సిపిఎం ప్రజా చైతన్యయాత్రను మేడికొండూరు మండలంలో నాయకులు బొట్ల రామకృష్ణ, తదితర నాయకుల ఆధ్వర్యంలో డోకిపర్రు పొట్లపాడు గ్రామాలలో జరిగింది. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను తెలిపారు. ప్రధానంగా కరెంట్ రేట్లు విపరీతంగా పెరిగి, చార్జీలు కట్టలేనంత భారంగా ఉన్నవి పలువురు గ్రామస్తులుతెలిపారు. అని కొందరు మహిళలు వాపోయారు. అనంతరం నాయ కులు పొట్లపాడు, జంగం గుంట్ల పాలెం సచివాలయ కార్యదర్శి శిరీషకి, దొకిపర్రు సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరావుకి వినతి పత్రాలు



సచివాలయంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జిఎంసి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. తొలుత మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, సంక్రాంతి సంబరాలు, సెమి క్రిస్మస్, ఇఫ్తార్ విందుల నిర్వహణ ద్వారా జిఎంసి ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవిస్తుందన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ శాంతికి, సహనానికి రంజాన్ మాసం ప్రతీకన్నారు.కార్యక్రమంలో ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపి ఎల్‌ఐడిసి చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపిటిఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

చిర్రావూరులో పశు వైద్యాధికారి నియామకం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరు గ్రామ పశు వైద్యాధికారిణిగా డాక్టర్ ఛాయా వినయ దేవి బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు మునుసూరు సుహాస్ మాట్లాడుతూ చిర్రావూరు గ్రామంలో పది సంవత్సరాల కల నేడు నెరవేరిందని అన్నారు. అనంతరం రైతులు పశు వైద్యాధికారిణి ఛాయా వినయ దేవిని బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, మక్కుపాటి ఏసు ప్రసాద్, మొక్కపాటి వెంకట కృష్ణారావు, శ్రీనివాసరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్నబాబు

ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలి : కన్నబాబు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పెన్షన్ల పంపిణీని ఎలాంటి రిమార్కులు లేకుండా సమయానికి అందించాలని జిల్లా ప్రత్యేకాధికారి కన్నబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి వివిధ శాఖలలో అమలు జరుగుతున్న కార్యక్రమాల పురోగతి, ప్రణాళికలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కన్నబాబు మాట్లాడుతూ ప్రతి మాసం మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. దీపం పథకం -2 ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్న గ్యాస్ బండ వివరాలను సివిల్ సప్లయిస్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రోడ్లు, డ్రైన్ల వివరాలను డ్వామా పీడీ శంకర్ వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవటానికి ప్రకటించిన అదనపు ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, పరిశ్రమల శాఖలో చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. రోడ్ల మరమ్మతులు, గ్రీవెన్స్ సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. శంకర్ విలాస్ వద్ద ఆర్‌ఓబి నిర్మాణానికి సంబంధించి వున్న చిన్నపాటి అవరోధాలను పూర్తిచేసి ఈనెలాఖరులోగా పరిష్కరించి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆర్ అండ్ బి ఎస్.ఈ ప్రత్యేక అధికారికి ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో డిఆర్ఒ. ఎన్.ఎస్.కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, సీపీఓ శేషశ్రీ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అలరించిన తుమ్మల కళాపీఠం సాహిత్య కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం తుమ్మల కళాపీఠం వారి సాహిత్య కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ సభకు అధ్యక్షత వహించి, కళా పీఠం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించి పద్యాలను ఆలపించారు.ప్రముఖ సాహితీవేత్త, టిజెపిఎస్ రిటైర్డ్ తెలుగు రీడర్ డాక్టర్ గోనుగుంట్ల వైదేహి మాట్లాడుతూ పోతన భాగవతంలోని గజేంద్రమోక్షం కవితా విశేషాలు అంశంపై ప్రసంగించారు.కవిబ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య సాహిత్య సమాలోచన కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త కవి డాక్టర్ బీరం సుందర్‌రావు ఏటుకూరి సాహిత్యంపై ప్రసంగించారు. తుమ్మల కవిత్వంలో సామాజిక చైతన్యస్ఫూర్తి అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన డాక్టర్ బేకుమళ్ల వెంకటప్పయ్య, డాక్టర్ పాతూరి సుబ్రహ్మణ్యం, బొడ్డపాటి చంద్రశేఖర్‌కు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి, సత్కరించారు. కార్యక్రమాన్ని కళాపీఠం కార్యదర్శి డాక్టర్ సూర్యదేవర రవికుమార్ నిర్వహించగా, దేవాలయ పాలకవర్గం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, పి.నాగసుశీల, పారా అశోక్, ఏలూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన విజేతలతో డాక్టర్ కె.కృష్ణప్రసాద్, సాహితీవేత్తలు



తపాలా కార్యాలయ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా పర్యటన

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం పర్యటించారు. ఈనెల 22వ తేదీన సత్తెనపల్లి ప్రధాన తపాలా కార్యాలయం శంకుస్థాపన సందర్భంగా స్థలాన్ని పరిశీలించారు. పోస్టల్ అధికారులకు పలు సూచనలు చేశారు. సత్తెనపల్లి పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 పడకల గదులను, త్వరలో ప్రారంభించనున్న. సత్తెనపల్లి రైల్వేస్టేషన్ రోడ్డులోని మున్సిపల్ స్టేడియంను పరిశీలించారు. ఆయన వెంట నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి వెంకటస్వామి, ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్షణరావు, ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, టిడిపి నాయ కులు యెలినేడి రామస్వామి కోమటనేని శ్రీనివాసరావు, దరు వూరి నాగేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నేడు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలు పరిష్కారానికి ఈనెల 22వ తేదీన కలెక్టరేట్‌లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టిలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఓటర్ల నమోదు, తీసివేతలపై సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల :

మాచర్ల నియోజకవర్గంలో ఓటర్ల నమోదు, తీసివేతలపై రాజకీయపార్టీల నాయకులతో మాచర్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, పులిచింతల ప్రజెక్టు స్పెషల్ కలెక్టర్ గాయత్రిదేవి పాల్గొని మాట్లాడారు. ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు నమెదు చేయడం, చనిపోయిన వారిని ఓటర్ల లిస్టు నుండి తొలగించటం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఓటరులిస్టు, పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులు పలు విజ్ఞప్తులు చేశారు. కార్యక్రమంలో అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ గాయత్రిదేవి

చేతిరాత పోటీల్లో బత్తుల రాజశ్రీకి రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు



రాజశ్రీ తరపున సర్టిఫికెట్ అందుకుంటున్న సీతారామయ్య

ప్రజాశక్తి - వినుకొండ

హైదరాబాదులోని "అక్షర హ్యాండ్ రైటింగ్ 'అకాడమీ వారు నేషనల్ హ్యాండ్ రైటింగ్ డే (జనవరి-25)' సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్‌లలో వినుకొండ లోని విద్యావికాస్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న బత్తుల రాజశ్రీ కర్సివ్ హ్యాండ్ రైటింగ్ విభాగంలో 'టాప్-3"లో ఒకరిగా నిలిచారు. బహుమతిని రాజశ్రీ తరపున చేతిరాత నిపుణుడు ఎస్‌వి. సీతా రామ య్య అందుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యావికాస్ హైస్కూల్ డైరెక్టర్ తిరుమలశెట్టి బాలయ్య బహుమతి సాధించిన రాజశ్రీని అభినందించారు. చేతిరాత నిపుణుడు ఎస్.వి. సీతా రామ య్య మాట్లా డుతూ 25వేల మంది పైగా పాల్గొ న్న ఈ చేతిరాత పోటీలలో రాజశ్రీ బహుమతిని సాధించటం విశేషమని అన్నారు. విద్యా వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ సాంబ శివరావు మాట్లాడుతూ నుంచి మా విద్యావికాస్ హైస్కూల్ నందు పదేళ్లుగా చేతిరాత శిక్షణ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - మాచర్ల :

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమీషనర్ వేణు బాబు అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణం లోని 7- 12 వ వార్డులకు సంబంధించి ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాల స్వీకరణా కార్యక్రమాన్ని 8వవార్డులో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, టీడీపీ బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

సారాయి సంబంధ నేరాలపై చర్యలు


ప్రజాశక్తి-ఈపూరు

సారాయి సంబంధ నేరాలపై కఠిన చర్యలు ఉంటాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె శ్రీనివాసులు అన్నారు. బొల్లాపల్లి మండలంలోని బ్రిడ్జి తండా గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు హాజరై మాట్లాడారు. ఎన్‌జిఆర్‌పి కింద 100 పని దినాలతోపాటు పునరావాసం కల్పిస్తా మన్నారు. గ్రామస్తులతో నవోదయం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ రెడ్డి, నరసరావుపేట ఎక్సైజ్ ఈ ఎస్‌కెమణికంఠ, ఏఈఎస్ జి సూర్యనారాయణ, ఈపూరు సీఐ డివెంకటేశ్వర్లు,ఎంపీడీవో సీతారామయ్య, ఎమ్మార్వో సుధాకర్, ఎస్సైబాలకష్ణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ బరువు, బిల్లు తప్పని సరిగా తీసుకోండి

ప్రజాశక్తి మంగళగిరి

గ్యాస్ సిలిండర్ తీసుకునే సమయంలో ఖచ్చితంగా లీక్, సిలిండర్ బరువు, బిల్లు తప్పని సరిగా చెక్ చేయించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. దీపం 2 పథకంలో ఉచిత సిలిండర్ తీసుకోలేని వారు సిలిండర్ కోసం బుక్ చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 97 లక్షల మందికి లబ్ధి చేరుకుందని తెలిపారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అందజేశారు. పెదకాకాని మండలంలోని పలు గ్రామాల ప్రజలు నరేంద్ర కుమార్‌కి కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్నంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు శుక్రవారం పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, తడిపోయిన భాస్కర్, వెంకటేశ్వరరావు, ఇట్ట భాస్కర్, ఏ మురళి, కిరణ్, బి రవికుమార్ పాల్గొన్నారు.



కాలువలో పడ్డ తౌడుబస్తాల లారీ

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి దుగ్గిరాల

డెల్టా ప్రధాన కాలువ బకింగ్హామ్ కెనాల్‌లో నీరు తక్కువగా ఉండటం వలన పెద్ద ప్రమాదమే తప్పినది. గురువారం రాత్రి కృష్ణా జిల్లా ఉయ్యూరు నుండి తెనాలి రూరల్ మండల గ్రామం ఎడ్లపల్లికి తౌడులోడుతో వస్తున్న లారీ అదుపు తప్పి డెల్టా కాలువలో పడిపోయింది. డ్రైవర్ నారాయణకు స్వల్ప గాయాలయ్యాయి. కాలువలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటం వల్ల లారీ ఒడ్డున నిలబడిపోంది.



అన్నం వడ్డిస్తున్న దాత

వృద్ధులు, మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి చేబ్రోలు

వట్టిప్రోలు కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం పొన్నూరులో వృద్ధులు, మానసిక దివ్యాంగులకు శుక్రవారం అన్నదానం చేశారు. మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధిర ఆదరణ ఆశ్రమంలో ఏర్పాటు చేసినట్లు సమస్త అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ తెలిపారు. దండమూడి గ్రామానికి చెందిన వట్టిప్రోలు కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం భర్త మోహన్‌రావు, నాగమణి వరి కుట్టి పావని తిరుమల శెట్టి ప్రసన్న సహకారంతో అన్నదానం చేశారు. సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక డ్రైవ్

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఉధతంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టామని, నగర ప్రజలు, వ్యాపార సంస్థలు వ్యర్థాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయకుండా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య పనుల కోసం కేటాయించిన కార్మికులు, వాహనాలను కమిషనర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్నాయని, వాటిని ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా తొలగిస్తున్నామన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో రెగ్యులర్‌గా జరిగే పారిశుధ్య పనులకు ఆటంకం లేకుండా రోజువారీ వేతనంపై కార్మికులను, ట్రాక్టర్లు, జెసిబిలను అద్దె ప్రాతిపదికన తీసుకున్నామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు వాహనాలను, కార్మికులను కేటాయించి సమగ్రంగా వార్డు పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ వ్యర్థాలు, డ్రైన్లు, రోడ్ల ఏర్పాటు అనంతరం ఉండే వ్యర్థాలు, చెట్ల కొమ్మలు పూర్తిగా తొలగించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో షెడ్యూల్ మేరకు జరిగే పనులను డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తామని, పనులకు ముందు అనంతరం ఫోటోలు, వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్‌లు రాంబాబు, ఆయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే బీసీలు గుర్తుకొస్తారా ?

ప్రజాశక్తి మంగళగిరి


దేశంలో పాలక పార్టీలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే బీసీలు గుర్తుకొస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అన్నారు. శుక్రవారం మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలు ఒకటీ అమలు చేయలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే బీసీలు గుర్తుకొస్తున్నారని విమర్శించారు. ఈనెల 24, 25, 26 తేదీలలో చేపట్టనున్న ఓబీసీల చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కే క్రాంతికమార్ మాట్లాడుతూ సమగ్ర కుల గణన జరపడం ద్వారానే అణగారిన వర్గాల అవసరాలు ఆకాంక్షలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. బీసీలను పట్టించుకోకపోతే రానున్న కాలంలో బీసీల తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు ఎం వి.వి. ఎస్ ఎన్ మూర్తి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు శివలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కె శివరాం బాబాజీ, దాన గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన్న శంకర్రావు

విద్యార్థులు ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

కమ్యూనికేషన్స్ డీఐజీ ఎన్.ఎస్.జే.లక్ష్మి



వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న ఎన్ఎస్ లక్ష్మి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఆధునిక టెక్నాలజీ పరుగులు పెడుతున్న నేటి ప్రపంచంలో విద్యార్థులు సాంకేతికతను అందుపుచ్చుకుని భవిష్యత్‌కు బంగారుబాట వేసుకోవాలని ప్రభుత్వ కమ్యూనికేషన్స్ డీఐజీ ఎన్ఎస్ జే.లక్ష్మి విద్యార్థులకు సూచించారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం కేఈఎస్ కళాశాల వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్యూనికేషన్స్ డీఐజీ లక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ఒకరు పరిశ్రమ ఏర్పాటు చేసి పదిమందికి ఉద్యోగవకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని అన్నారు. కృష్ణా ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ జీవీ.రామారావు మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ డాక్టర్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తేవాలని అన్నారు. కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల జాయింట్ సెక్రటరీ పార్థసారథి మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీ అందిపుచ్చుకుని విద్యార్థులు ఆధునిక టెక్నాలజీ వైపు అడుగులు వేయాలని చెప్పారు. కేఈఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని, తమ కళాశాలలోని విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారని అన్నారు. కేఈఎస్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, గ్రూప్ డిష్కషన్స్, డిబెట్, పోస్టర్ ప్రజంటేషన్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రన్నింగ్, షటిల్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి

బోదకాలు వ్యాధితో బాధపడుతున్న రోగులకు స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని అర్బన్ హెల్త్ సెంటర్లో శుక్రవారం ఫైలేరియా కిట్లను అందించారు. ముఖ్య అతిథులు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కె.విజయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి టి.మురళీకృష్ణ సుబ్బరాయణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోద వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సోకుతుందని, దాని నియంత్రణలో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. క్యూలెక్స్ ఆడ దోమల ద్వారా బోదవ్యాధి వ్యాప్తిచెందుతుందని, దోమల నియంత్రణ చర్యలు ముఖ్యమని చెప్పారు. వ్యాధిగ్రస్తులకు తగు సూచనలు చేశారు. అర్బన్‌హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ బోదవ్యాధి లక్షణాలను వివరించారు. సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవి కుమార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలకు అంద జేసిన ఫైలేరియా కిట్ల వివరాలు వెల్లడించారు. కార్య క్రమంలో వైద్య సిబ్బంది ఏ.బాలచంద్రమౌళి, ఎస్ శివగణేష్, వంగల పున్నారెడ్డి, ఎస్ ఉమాకాంత్, టి శివరాం ప్రసాద్, రత్నాకరరావు, షేక్ బాషీద్, బి మల్లేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, డి. శివనాగ మల్లేశ్వరరావు, పుష్పలత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.



కిట్లు పంపిణీలో డిఎంహెచ్ఓ, జిల్లా మలేరియా అధికారి



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

108వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 108వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో శివ కుమారి, రమాదేవి, సారమ్మ, టి దుర్గభవాని, వి లక్ష్మి కూర్చున్నారు. దీక్షలు సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, ఆదినారాయణ ప్రారంభించారు. ఆశీర్వాదం, రహితుల్లా, బి, దానయ్య. కే సుభాని, టి యెహోషువ, సూర్య ప్రకాష్ రావు, ఆర్ ఇజ్రాయిల్, టి నాగేశ్వరరావు, ఎస్ కే ఆరిఫ్, పి వెంకయ్య, శారద, డిరమణ, బి సామ్రాజ్యం, దుర్గమ్మ, ఇమాం బి, ఎం గురవయ్య, విరిబ్యా, మల్లేశ్వరి, రమణ పాల్గొన్నారు.

నులకపేటలో తనిఖీలు

ప్రజాశక్తి- తాడేపల్లి

200 మంది పోలీసులు జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో కలిపి నులకపేటలో కార్డెన్ సెర్చ్ చర్చ్ నిర్వహించారు. అనుమానితుల ను గుర్తించారు. రికార్డులు సరిగా లేని 200 వాహనాలు స్వాధీ నం చేసుకున్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ హను మానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.. పట్టణంలోని నులకపేట, మహానాడు ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు రాక పోకలు సాగిస్తుండటంతో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.

స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఐదవ రోజు శుక్రవారం మంగళగిరి పట్టణం 8, 9 వార్డుల్లోని అధికారులు, కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. కమిషనర్ అలీంబాషా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అంజనా జేమ్స్ డిఈ రాము, ఏఈ అనూష, ఏఈ ప్రవీణ్, సెక్రటరీ యం.దివ్య కుమారి, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్య దర్శి జి.ధనంజయరావు, వి.మాధవరావు, బి.కోటేశ్వరరావు, భాను కిషోర్, ఏ. రాజశేఖర్, జె.నాగమల్లేశ్వరరావు, వి.సదాశివ రావు, ఏ.శ్రీనివాసరావు, జి.రాఘవ, రామకోటయ్య పాల్గొన్నారు.



కొనసాగుతున్న స్వచ్ఛమంగళగిరి



అవగాహన ర్యాలీలో డిఎంహెచ్ఓ, జిల్లా మలేరియా అధికారి

ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎంహెచ్వో

ప్రజాశక్తి తెనాలి

స్థానిక నరేంద్రదేవ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రై డే అవగాహన ర్యాలీని జిల్లా మలేరియా అధికారి టి మురళీకష్ణ సుబ్బరాయణం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి పరిశీలించారు. ఇంటింటికి తిరిగి దోమల నియంత్రణకు కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారులు ఎస్ ఉమాకాంత్, ఎ చంద్రమౌళి, ఎస్ శివగణేష్, వి. పున్నారెడ్డి, బి మల్లేశ్వరరావు, డి శ్రీనివాసరావు, డి మల్లేశ్వర రావు, శ్రీనివాసరావు, వేణు గోపాల్, భువనేశ్వరి, రాధాపావని, లక్ష్మీ శాంత కుమారి పాల్గొన్నారు.

శాసనసభ సమావేశాలు అట్టర్ ఫ్లాప్

మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఆత్మస్తుతి, పరనింద మాదిరిగా సాగాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. గుంటూరులో శుక్రవారం రాత్రి తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం వైసిపిపై బురదజల్లేందుకు కూటమి ప్రభుత్వం శాసనసభను వేదికగా చేసుకుందన్నారు. 164 సీట్లతో ప్రజలు అధికారం ఇస్తే మేనిఫెస్టో, సూపర్ సిక్స్ అమలుపై ఇంత వరకు దృష్టి సారించలేదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో కూటమిని గెలిపిస్తే ఒక్క పథకం కూడా ఇంత వరకు అమలు చేయకుండా తమ అసమర్ధతను బయటపెట్టుకుని అన్నింటికి గత ప్రభుత్వంమే కారణం అన్నట్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తెలిపారు. 15 రోజులు నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో ప్రజలకు మేలు చేసే నిర్ణయం ఏమి తీసుకోలేదన్నారు. శాసన మండలిలో వైసిపి సభ్యులు ప్రభుత్వాన్ని అన్నివిషయాల్లో నిలదీసి వాస్తవాలు కొంత మేరకు అయినా అంగీకరించేలా ప్రభుత్వాన్ని ఒప్పించగలిగారని తెలిపారు. వైసిపి హయంలో రూ.నాలుగు లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.14 లక్షల కోట్లు అప్పు చేసినట్టు అసత్య ప్రచారం చేశారని దీనిని తమపార్టీ సభ్యులు దీటుగా తిప్పికొడితే ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వాస్తవాలు బయట పెట్టారని అన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పేదలకు మేలు చేయడం కూటమి పార్టీలకు ఇష్టం లేదన్నారు. మిర్చి ధర తగ్గి రైతులు అల్లాడుతుంటే ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పింఛన్ల తొలగింపు, పథకాలకు బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు, బెల్ట్ షాపుల ద్వారా ఊరూరా మద్యం ఏరులై పారుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 17 ప్రారంభిస్తే వాటిని కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేశారని తెలిపారు.



విజేతకు ట్రోఫీని అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ముగిసిన ఎఎన్‌యు సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు : ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో గత రెండ్రోజులుగా జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల బేస్ బాల్ (మెన్) టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ఆర్‌విఆర్ అండ్ జె.సి జట్టు విజేతగా నిలిచి, విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుంది.రన్నర్ ట్రోఫీని ఏఎన్‌యు కాలేజీ అఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ జట్టు గెలుచుకోగా, తతీయ స్థానంలో ఎమ్.ఎ.ఎమ్. పి.జి కాలేజీ, నాల్గొవ స్థానంలో సి.ఆర్ కాలేజీ జట్లు నిలిచి ట్రోఫీలను అందుకున్నారు. అనంతరం టోర్నమెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులతో ఏఎన్‌యు జట్టును ఎంపిక చేశారు. క్రీడాకారులకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, ఏఎన్‌యు టోర్నమెంట అబ్జర్వర్ డాక్టర్ సూర్యనారాయణ, సెలక్షన్ కమిటీ మెంబర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, డాక్టర్ ఎం.బుచ్చిబాబు, డాక్టర్ రాజామెర్సిన్‌బాబు, జె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొని ట్రోఫీలు అందించారు. విజేతలకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని, సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అభినందనలు తెలిపారు.



క్రీడాకారులతో ప్రొఫెసర్ మధుమూర్తి, లావు రత్తయ్య

వాస్తవికంగా.. ఆశావాదులుగా ఉండండి

ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులందరూ వాస్తవికంగా ఉండి.. ఆశావాదులుగా ముందుకు సాగాలని ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న జాతీయస్థాయి స్పోర్ట్, కల్చరల్ ఫెస్ట్ 'నిరులోత్సవ్' శుక్రవారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మధుమూర్తి మాట్లాడుతూ వాస్తవికత మనల్ని ప్రస్తుత పరిస్థితులను స్పష్టంగా అర్థం చేసుకునేలా చేస్తుందని, మన బలాలు, బలహీనతలు, అవకాశాలు, అడ్డంకులను నిజాయితీగా స్వీకరించడమే వాస్తవికతని తెలియజేస్తాయన్నారు. అలాగే ఆశావాదం అంటే ప్రతీ సమస్యలో ఒక పరిష్కారాన్ని చూడగల శక్తి అని, ఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, మనల్ని లక్ష్యం వైపు నడిపిస్తుందన్నారు. వాస్తవికత, ఆశావాదం ఒకే బరువు తూచే రెండు భుజాల వలె ఉంటాయన్నారు. వాస్తవికత మనలను నేలపై నిలబెడుతుంటే, ఆశావాదం మనల్ని ఆకాశాన్ని గమ్యంగా చేసుకునేలా ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు జీవితంలో ఏమి సాధించాలనేది ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఉన్నప్పుడే నిర్ణయించుకొని, దానికోసం కష్టపడాలని ఐబీఎం ఇండియా ప్రైవేటు లిమిటెడ్ టెక్నికల్ టీమ్‌లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నారేడ్ల లావణ్య అన్నారు. ఏదైనా పనిలో నూరు శాతం దృష్టి పెడితేనే విజయం లభిస్తుందన్నారు. విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ భవిష్యత్ అంతా వినోద రంగానిదే అని అన్నారు. జీవన నైపుణ్యాలు, బృంద స్ఫూర్తి, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ వంటివి తరగతి గదితోపాటు, ఆటల్లో ఎక్కువగా పాల్గొనే విద్యార్థుల్లో త్వరగా అభివృద్ధి అవుతాయన్నారు. జాతీయ ఉత్సవాల్లో భాగంగా డాన్స్, మ్యూజిక్, థియేటర్ షో, ఫ్యాషన్ వార్, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిడ్, షాట్‌పుట్ వంటి మొత్తం 45కు పైగా సాంస్కృతిక, క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

24న రవాణా రంగ కార్మికుల చలో పార్లమెంట్

ప్రజాశక్తి-గుంటూరు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రవాణారంగ కార్మికుల సమస్యలపై ఈనెల 24న జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని ఆటోస్టాండ్‌ల వద్ద చలో పార్లమెంట్ పోస్టర్లను ఆవిష్కరి ంచారు. ఈసందర్భంగా లక్ష్మణరావు మాట్లా డుతూ కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం రవాణా రంగంపై పెద్ద ఎత్తున దాడి చేస్తుందన్నారు. భారతీయ న్యాయ సంహిత 2023 సెక్షన్ 106(1), (2)లను తీసుకురావడం, చిన్న చిన్న తప్పిదాలకు కూడా డ్రైవర్లను బాధ్యులుగా చేయటం, భారీ శిక్షలు, జరిమానాలు, రూపొందించడం రవాణా రంగం మొత్తాన్ని కుదేలు చేయడమేనని విమర్శించారు. ఇప్పటి వరకూ వాహనాల ఫిట్నెస్, బ్రేక్ చేయించడం వంటివి రవాణాశాఖ ఆధ్వర్యంలో నడిచేవని, ఇప్పుడు అన్నిచోట్ల ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు ప్రవేట్ సంస్థలు/వ్యక్తులకు అప్పగించడం ద్వారా రవాణా కార్మికులపై మరిన్ని బారాలు పడుతున్నాయని అన్నారు. గతంలో ఒకసారి చలానా కడితే ఫిట్నెస్ ఫెయిల్ అయినా మళ్లీ రిపేర్లు చేయించుకొని అదే చలానాతో ఫిట్నెస్ టెస్ట్‌కు హాజరయ్యే వాళ్లని, ఇప్పుడు ప్రైవేటు సంస్థలు నిర్వహించే టెస్టులో ఫెయిల్ అయితే మళ్లీ చలానా చెల్లించాలని ఇది డ్రైవర్లకు భారం అవుతుంద న్నారు. రాష్ట్రంలో భారీ పెనాల్టీలు విధిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలని అన్నారు. నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 21 రద్దుకు స్పష్టమైన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకపక్క పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా జిఎస్‌టి ఎందుకు విధించట్లేదని ప్రశ్నించారు. నగర ఆటో డ్రైవర్ యూనియన్ నగర అధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలన్నారు. గ్రీన్ టాక్స్ ఇతర అన్ని రకాల టాక్స్‌లకు తోడుగా టోల్‌టాక్స్‌లు కూడా పెంచడం అత్యంత దారుణం అన్నారు. రవాణా రంగకార్మికుల సమస్యలపై మార్చి 24న జరిగే పార్లమెంట్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్, జానీ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు 99.4 శాతం హాజరు

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు జిల్లాలో శుక్రవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 150 కేంద్రాలలో రెగ్యులర్ పరీక్షలు, 21 కేంద్రాల్లో దూర విద్య పరీక్షలు నిర్వహించారు. పదో తరగతిలో రెగ్యులర్ విద్యార్థులు 27,449 మందికిగాను, 27,309 (99.4శాతం) మంది హాజరయ్యారు. 140 మంది గైర్హాజరయ్యారు. దూర విద్యకు సంబంధించి 1058 మందికిగాను 823 మంది హాజరు కాగా 235 మంది గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక ఏడు పరీక్షా కేంద్రాలను అసిస్టెంట్ ఎగ్జామినర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ ఒక కేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 56 కేంద్రాలను తనిఖీ చేశాయి.

29న జెడ్‌పి భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 29న నిర్వహించనున్నట్టు సిఈవో జ్యోతి బసు తెలిపారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించారు. ఈనెల 15న నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక , వైసిపి సభ్యులంతా సభకు రాకపోవడంతో వాయిదా పడిన ఈ సమావేశాన్ని తిరిగి ఈనెల 29న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 2021 సెప్టెంబరులో వైసిపి నుంచి చైర్‌పర్సన్‌గా గెలుపొందిన కత్తెర హెనీ క్రిస్టినా గత జనవరిలో వైసిపికి రాజీనామా చేసి, టిడిపిలో చేరారు. ఆమెతోపాటు 12 మంది జెడ్‌పిటిసిలు టిడిపిలో చేరగా ఇంకా 42 మంది జెడ్‌పిటిసిలు వైసిపిలోనే కొనసాగుతున్నారు. మొత్తం 57 జెడ్‌పిటిసి స్థానాలకు గాను 2021లో మంగళగిరి, తుళ్లూరు, తాడేపల్లి మండలాలకు ఎన్నికల జరగపోవడంతో మొత్తం 54 మండలాల్లో స్థానికసంస్థలు ఎన్నికలు జరిగాయి. 54జెడ్‌పిటిసి స్థానాల్లో శావల్యాపురం మినహా మిగతా 53 మంది జెడ్‌పిటిసిలు వైసిపి నుంచి గెలుపొందారు. దాదాపు 15 నెలల క్రితం రాజీనామా చేసి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా టిడిపిలో చేరి పదవిలో కొనసాగుతున్నా వైసిపి వారు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీంతో ఆమె తమను పట్టించుకోవడం లేదని వైసిపి జెడ్‌పిటిసిలు ఆరోపించారు. ఆమె ఏకపక్షంగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అంతేగాక ముందస్తుగానే బిల్లులు మంజూరు చేసి సొమ్ములు చెల్లించిన తరువాత జిల్లా పరిషత్ సమావేశాల్లో ప్రతిపాదనలు పెడుతున్నారని వైసిపి సభ్యులు ఆరోపించారు.ఈనేపథ్యంలో 15న జరిగిన సాధారణ సమావేశంకు వారు గైర్హాజరు కావడంతో కోరం లేక సమావేశాన్ని చైర్‌పర్సన్ వాయిదా వేశారు. నిబంధనల ప్రకారం తిరిగి 15 రోజుల్లో నిర్వహించాలని ఆదేశాల మేరకు ఈనెల 29న జెడ్‌పి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశాల్లోనే బడ్జెట్ ఆమోదించాల్సి ఉంది. దీంతో జెడ్‌పి బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదం పొంది ప్రభుత్వానికి పంపాల్సి ఉండటంతో 29న సమావేశం ఏర్పాటు చేశారు.

గంజాయి కేసులో ఒకరికి జైలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

గంజాయి కేసులో ఒకరికి ఎనిమిది నెలల జైలు శిక్ష విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి జి.స్పందన శుక్రవారం తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గుంటూరు నగరం కృష్ణనగర్‌కు చెందిన పాదర్తి రమేష్ ఎస్‌విఎన్ కాలనీ మెయిన్ రోడ్డులోని ఆర్చి వద్ద గంజాయిని విక్రయించేందుకు ఉన్నాడు. అదే సమయంలో ఆ ప్రాంతంలో గస్తీ విధుల్లో ఉన్న పట్టాభిపురం పోలీసులు... అనుమానంగా సంచరిస్తున్న రమేష్‌ను పట్టుకుని తనిఖీ చేయగా 250 గ్రాముల గంజాయి పట్టుబడింది. అప్పటికే రౌడీషీట్ ఉన్న రమేష్‌ను విచారణ చేయగా తాను ఇతర ప్రాంతాల నుండి గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఇతనిపై అప్పటికే కిడ్నాప్, బెదిరింపు కేసులూ ఉన్నాయి. గంజాయి విక్రయంపైనా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం వివరాలు కోర్టుకు సమర్పించారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున ఎపిపి గాదె వెంకటేశ్వర్లు వాదించారు.

రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్

ఆరు నెలలు సెంట్రల్ జైలు : డిఎస్‌పి బి.జనార్ధన్

ప్రజాశక్తి - తెనాలి



వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి, వెనుక వరుసలో ముసుగులో నిందితుడు

రౌడీ షీట్ ఏదో పెద్ద హోదా అనుకుని విర్రవీగితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి బి జనార్దన్ రావు రౌడీషీటర్లను హెచ్చరించారు. స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా తప్పించుకు తిరుగుతున్న రౌడీషీటర్ తరవలస విజయబాబు అలియాస్ అప్పు ను సిఐ రమేష్ బాబు సారధ్యంలో శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పి బి జనార్ధన రావు వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ఎడ్ల లింగయ్య కాలనీకి చెందిన విజయబాబు దౌర్జన్యాలకు పాల్పడుతూ 2018లో మైనర్ బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలో అతనిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. అదే సంవత్సరంలో ఒక దాడి ఘటనలో విజయబాబు నిందితుడు. అంతటితో ఆగకుండా 2020లో కొట్లాట కేసు, 2021లో మహిళపై దౌర్జన్యం చేశాడు. ఆయా ఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు లేదు. తిరిగి యథావిధిగా నేరాలకు పాల్పడుతూ 2021లో హత్యాయత్నం, 2022లో కొట్లాట కేసు నమోదయింది. 2023లో కూడా అతనిపై మరో రెండు కేసులు, 2024లో ఒక వ్యక్తిని హత మార్చే ఉద్దేశంతో పదిమందితో కలిసి దాడి చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. మొత్తంగా విజయబాబుపై 15 కేసులు ఉన్నట్లు డిఎస్పి వెల్లడించారు. ఆయా కేసులలో జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో హత్యాయత్నం కేసు విజయబాబుపై నమోదయింది. కోర్టు విచారణకు హాజరు కాకుండా, నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా తప్పించుకు తిరుగుతున్న విజయబాబు కొంతకాలంగా సొంత రాష్ట్రం తమిళనాడులో తలదాచుకుంటూ, శుక్రవారం తెనాలి వచ్చాడు. అతని కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు అతనిని అరెస్టు చేశారు. అతని నేరాల చిట్టా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు వివరించడంతో అతనిని గుండాగా నిర్ధారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అతనిపై పిడి యాక్ట్ ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తున్నామని, ఆరు నెలల వరకు బెయిల్ రాదని వెల్లడించారు. ఇదే సందర్భంలో పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ రు.2 లక్షలు పూచికత్తుపై బైండోవర్ కాగా, అది చెల్లించకపోగా, బైండోవర్ కాల పరిమితిలోగా మరో నేరానికి పాల్పడటంతో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మండల మ్యాజిస్ట్రేట్ హోదాలో అతనికి 30 రోజులు రిమాండ్ విధించిన విషయాన్ని గుర్తు చేశారు. రౌడీ షీటర్లు ఎక్కడ ఉన్నా వారిపై నిఘా ఉంటుందని, వారి ప్రవర్తనలో మార్పు లేకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని డిఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో సిఐ ఎస్ రమేష్ బాబు, ఎస్సై ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.